24 నుంచి 'పొలం పిలుస్తోంది'..

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 24వ నుంచి జిల్లా వ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, రైతులు ఈ కార్యక్రమానికి జయప్రదం చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతాంగానికి ఉపయోగ గకరంగా ఉండాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రతి రైతు వ్యవ సాయం సులభతరంగా, లాభసాటిగా మార్చుకొనేందుకు అవ సరమైన నూతన సాంకేతిక పద్ధతులను ఈ కార్యక్రమంలో వివరిస్తారన్నారు. పొలాలకు చీడపీడల పట్టకుండా కాపాడుకొనేందుకు సలహాలు, సూచనలు చేస్తారన్నారు.అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ నిపుణులు పాల్గొని రైతులకు సలహాలు సూచనలు చేస్తారన్నారు.

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలంలో మకాం.!

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఇసుక డంపింగ్ యార్డ్ మకాం వేసింది. అధికారపార్టీ నేతల తీవ్ర ఒత్తిడితో జిల్లా ఉన్నతాధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది.. కోవూరు సుగర్ ఫ్యాక్టరీ, స్థలం ప్రస్తుతం హైకోర్టు పరిధిలో ఉంది. ఇసుక ప్రియంగా మారింది. రీచ్‌లు ఇంకా ఫైనల్ కాలేదు. దీంతో జిల్లాలోని సంగం, పోతిరెడ్డిపాలెం, సూరాయపాలెంలో డ్రెడ్జింగ్‌కు టెండర్లు ఇచ్చారు. ఇక్కడ అదికారపార్టీనేతలు పెత్తనం చేస్తుండడంతో కొందరు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు. పోతిరెడ్డిపాళెం ప్రాంతానికి సందించిన ఇసుక కోవూరు సుగర్ ఫ్యాక్టర్‌లో డంపింగ్ చేస్తున్నారు. ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి సన్నిహితులు, నెల్లూరు నగరానికి చెందిన అధికారపార్టీనేతల చక్రం తిప్పినట్లు తెలిసింది. జిల్లా ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకొని కోవూరు సుగర్ ఫ్యాక్టర్‌లో మకాం పెట్టారు. ప్రస్తుతం భారీగా ఇసుక నిల్వ చేశారు. పేరుకు ప్రభుత్వ నిబంధనలు చూపుతూ రాత్రి సమయాల్లో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

◆ఇసుక డంపింగ్ యార్డ్‌గా వినియోగం
◆నేతల ఒత్తిడితో అధికారులు గ్రీన్ సిగ్నల్
◆రాత్రుల్లో దొంగ దెబ్బ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక అంటూ గొప్పలు చెబుతున్నా అమలు కావడం లేదు. ఇసుక విధానం ప్రవేశపెట్టినా వినియోగదారులకు పెద్దగా ఉపయోగం లేకుండా పోతుంది. గతం కన్నా కొంత ఇసుక ధరలు తగ్గాయి. గతంలో టన్ను రూ.650 నుంచి రూ.750 వరకు ఉండగా, ప్రస్తుతం టన్ను రూ.380కే అందిస్తున్నారు. రవాణా ఛార్జీలు, లోడింగ్, అన్‌లోడింగ్ పేరుతో భారీగా వసూళ్ళ చేస్తున్నారు. అధికారులు ధరలు ప్రకటించినా అమలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆగస్టు 8 ఇసుక నూతన విధానం రాకముందే మర్రిపాడు, పల్లెపాడు, మినగల్లు, తదితర ప్రాంతాల నుంచి అధికారపార్టీ నేతలు ఇసుక తోడేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని రాష్ట్ర కేబినెట్‌లో ఇసుక జోలికి వెళ్లొద్దని అనే సరికే సగం అమ్మకాలు చేసి, అధికారపార్టీనేతలు జేబులో వేసుకున్నారనే ఆరోపణలున్నాయి. ఇది వాస్తవం కూడా. రెవెన్యూ, మైనింగ్ అధికారులు మౌనంగా ఉండిపోయారు. ప్రస్తుతం ఇసుక జిల్లా వ్యాపితంగా ప్రియంగా మారిపోయింది. నగదు చెల్లిస్తామని ముందుకొస్తున్నా ఇసుక అందుబాటులోకి రావడం లేదు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్నా అధికారపార్టీల సిఫార్సు లేకపోతే వాహనం లైన్లో ఉండదు. లోడింగ్ కాదని తెలుస్తోంది. ఇక్కడ పనిచేసే సిబ్బంది సైతం అధికారుల ఆదేశాలు కాకుండా అధికాపార్టీనేతల సిఫార్సులు పాటిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లాలోని సంగం, పోతిరెడ్డిపాళెం, సూరాయపాళెంలో డ్రెడ్జింగ్ ద్వార ఇసుక బయటకు తీసి, అమ్మకాలు చేయాలని నిర్ణయం తీసుకుంది. 16 మంది కాంట్రాక్టర్లు టెండర్లు పాడినా ఇక్కడ అదికారపార్టీ నేతలు ముగ్గురు పెత్తనం చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు వెళ్లడంతో నాలుగు వారాలు స్టే విధించింది. ఇప్పుడు ఇసుక మరింత ప్రియంగా, భారంగా మారింది. వినియో గదారులు ఏం చేయాలో తెలియక అధికారపార్టీనేతల చుట్టూ తిరుగుతున్నారు...

సుగర్ ఫ్యాక్టరీలో మకాం...!

పోతిరెడ్డిపాళెం నుంచి తీసిన ఇసుకను కోవూరు సుగర్ ఫ్యాక్టరీలో డంపింగ్ చేయడానికి తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అత్యంత సన్నిహితులు ఒకరు ఈ వ్యవహారం నడిపారని తెలుస్తోంది. ఆమె మాత్రం ఎక్కడా ఇబ్బందులు లేకుండా, అందరికీ న్యాయం జరిగేలా చూడడండి అని చెబుతున్నా కింద స్థాయి నేతలు అడ్డంగా చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. తొలుత అధికారులు ఈ స్థలాన్ని ఇవ్వడానికి నిరాకరించారు. ఒత్తిడి తెచ్చి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పి అదికారులను ఒప్పించినట్లు తెలుస్తోంది. సుగర్ ఫ్యాక్టరీ కేసు హైకోర్టులో నడుస్తోంది.తమ భవిష్యత్తు ఏమిటని రైతులు, కార్మికులు , రైతు సంఘాలు ఆందోళన చెందుతోన్న వేళ ఈ స్థలం వినియోగంపై అను మానాలు వ్యక్తమవ తున్నాయి. పేరుకే ప్రభుత్వ స్టాక్ పాయింట్‌గా చెబుతోన్న లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా అంతా అధికారపార్టీనేతల కనుసైగల్లో సాగుతున్నట్లు తెలుస్తోంది. రాత్రి సమయాల్లో పెద్ద ఎత్తున నెల్లూరు, చుట్టుపక్కల ప్రాంతాలకు పెద్ద ఎత్తున ఇసుక తరలిపోతుందని ప్రచారం సాగుతోంది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. సుగర్ ఫ్యాక్టరీ స్థలం తాత్కాలికమే అంటున్నా వివాదాల్లో ఉన్న దీనిని వినియో గించడంపై అనుమనాలు వస్తున్నాయి. స్థానిక అధికారపార్టీనేలకు రవాణాలు, అడ్డదిడ్డంగా తొలకాలకు ఉపయోగపడడానికే దీనిలో మకాం వేశారనే ప్రచారం సాగుతోంది.

కోవూరు సుగర్ ఫ్యాక్టరీలో ఇసుక డపింగ్ గుట్టల దృశ్యం

ఆశ్రమంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :వరల్డ్ అల్జీమర్స్ డే, (ప్రపంచ మతిమరుపు నివారణ దినోత్సవం) సందర్భంగా ఫోనిక్స్ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ ఎ.వైష్ణవి న్యూరో స్పెషాలిటీ సెంటర్ వారి సౌజన్యంతో, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుజబు జనెల్లూరులోని ఆస్థాన శిష్టియ మహిళా మండలి వద్దుల ఆశ్రమంలో ఉచిత మెడికల్ క్యాంపు, అవగాహన పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ వైష్ణవి మాట్లాడారు. అనంతరం వద్దులను పరీక్ష చేసి ఉచితంగా మందులు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా పిహెచ్‌పి నాయకులు డాక్టర్ వైష్ణవిని సన్మానించారు. పిహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, పి.సురేష్ రెడ్డి, పిఆర్‌ఓ మురళి ఉన్నారు.

24న ఆర్‌టిఎ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం సంస్కంౕణల పేరుతో మోటారు వాహన చట్ట సవరణ బిల్లుకు చట్ట సభల్లో ఆమోదం తెలియజేసి నూతన జిఒలను రూపొందించి రవాణా రంగంలోని కార్మికులపై ఆర్థిక భారాలు మోపేందుకు తీసుకుం టున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 24న ఆటో యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌టిఎ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ నాయకులు కెసురేష్ రాజా పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌టిఎ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి ఆటో రంగం, రవాణా రంగం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-గుడ్లూరు : విజయవాడ వరద బాధితుల సహాయార్థం గుడ్లూరు మెయిన్ బజార్లో విరాళల రూపంలో వసూలు చేసిన రూ. 24, 400 విలువైన చెక్కుని గుడ్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికపై ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు శనివారం అందజేశారు. బైరవరపు రాజశేఖర్, అనిమిశెట్టి మాధవ, ఇన్నమూరి సుధాకర్, కుంచాల అంకమ్మరావు మేకపోతుల శీను తదితరులు చెక్కు అందజేసిన వారిలో ఉన్నారు.

పోర్టు కంటైనర్ టెర్మినల్ ప్రారంభించాలి

నేడు ముత్తుకూరు సెంటర్‌లో భారీ బహిరంగ సభ

ప్రజాశక్తి-నెల్లూరు :అదాని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పున:ప్రారం భించాలని, ఎగు మతులు, దిగుమతులు ప్రారంభించి వేలాది మందికి ఉపాధి కల్పిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి ఎం.మోహన్‌రావు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌పై ఈనెల 22న ముత్తుకూరు సెంటర్‌లో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపు నిస్తూ శనివారం ముత్తుకూరు ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో ఆటో జాతాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదాని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ మూసి వేయడంతో ఎగుమతులు దిగుమతులు నిలిచి పోవడం కారణంగా వేలాది మంది ఉపాధి కోల్పోయారన్నారు. ఏజెన్సీలు, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులు మూతపడ్డాయన్నారు. పోర్టు పరిసర ప్రాంతాలలో పరిశ్రమలకు అవసరమైన సామాగ్రి దిగుమతి, మిర్చి, బియ్యం ,గ్రానైట్, రొయ్యలు తదితర ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయని, దీంతో పారిశ్రామిక అభివద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఈ నియోజక వర్గానికి చెందిన ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కాకాని గోవర్ధన్ రెడ్డి ఇద్దరు తిట్ల పురాణాన్ని మానుకొని కంటైనర్ టెర్మినల్ సాధన కోసం కషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణపట్నం పోర్టు బొగ్గు దిగుమతి చేసుకొనే డర్టీపోర్టుగా మారిపోయిందని ,పరిసర ప్రాంతాల ప్రజలు కాలుష్యం భారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కాలుష్యాన్ని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణపట్నం పోర్టులో కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. ముత్తుకూరు మండలంలో పెండింగ్‌లో ఉన్న మత్స్యకారేతర ప్యాకేజీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కంటైనర్ టెర్మినల్ సాధన కోసం గత పది రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహించామన్నారు. అందులో భాగంగా 21 22 తేదీల్లో రెండు రోజులపాటు ఆటో జాతా జరుగుతుందని ,22న ఆదివారం సాయంత్రం 4 గంటలకు ముత్తుకూరు సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు .సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్, ప్రజాసంఘాల నాయకులు గడ్డం అంకయ్య, నక్క రాధయ్య ప్రసంగించారు.

ప్రచార జాతాలో నాయకులు

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-నెల్లూరు :విజయవాడ వరద ముంపు విపత్తు సహాయక చర్యల్లో పాల్గొని దాదాపు పది రోజులకు పైగా పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టిన నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికుల సేవలు అత్యంత ప్రశంసనీయమని కమిషనర్ సూర్యతేజ కొనియాడారు. విజయవాడ విపత్తు విధుల్లో పాల్గొన్న 325 మంది కార్మికుల సేవల గౌరవార్ధం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నూతన వస్త్రాలు, కుట్టుకూలి మొత్తం ప్రోత్సాహకాన్ని కమిషనర్ అందజేశారు. అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ సులోచన , సిబ్బంది పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న దృశ్యం

'టిఆర్ఆర్'లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల జాతీయ సేవా పథకం , రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శనివారం నిర్వహించారు. కందుకూరు ఏరియా హాస్పిటల్‌కు చెందిన బ్లడ్ సెంటర్ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం అని తెలిపారు. ఏరియా ఆసుపత్రి పాథాలజిస్ట్ డాక్టర్ మొహమ్మద్ షజావుద్దీన్ రక్తదానం మీద అవగాహన కల్పించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు, కే. నరేష్ రాజా, ఎస్.కె షహనాజ్ బేగం, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ. అనూష విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులను , ఎన్ఎస్ఎస్ వలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఏరియా హాస్పిటల్ టెక్నీషియన్ ఎస్. రామారావు, స్టాఫ్ నర్స్ శ్రీలత పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

'సర్వేపల్లి'లో శృతిమించిన నేతల విమర్శలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రాజీకీయాల్లో విమర్శలు..ప్రతి విమర్శలు సర్వ సాధా రణ విషయం. అయితే అవి శృతిమించితే ఎబ్బె ట్టుగా, అసహ్యంగా ఉంటాయి. ప్రస్తుతం వైసిపి జిల్లా అ ధ్యక్షులు కాకాణి, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మె ల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిల మధ్య విమర్శలు ఆ కోవలోకే వస్తాయి. బాధ్యతా యుత పదవులలో ఉన్న ఈ ఇద్దరు నేతలు ఇలా చౌకబారు విమర్శలతో రెచ్చి పోతుండడంతో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఛీత్కరించు కుంటు న్నారు. వారు హుందాగా వ్యవహరించాల్సిన అవసరముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్ జి ఎఫ్ ఐ వారు నిర్వహించిన జోనల్ స్థాయి ఆటల పోటీల్లో నారాయణ ఒలంపియాడ్ విద్యార్థులు అండర్ - 17 విభాగంలో ప్రతిభ కనపరిచారు. జావిలింగ్ త్రో లో జి కీర్తన ద్వితీయ స్థానం, 400 మీటర్స్ రన్నింగ్ రేస్ లో తతీయ స్థానాన్ని సాధించి అత్యంత ప్రతిభ కనబరిచింది. అండర్ 17 బాయ్స్ విభాగంలో 400 మీటర్స్ రన్నింగ్ రేస్ లో పి అర్జున్ జయరాజ్ తతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. నారాయణ ఒలంపియాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే యం సుభాని మాట్లాడుతూ ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి , ఆర్ఐ విజయలక్ష్మి , డీన్ రాము ,పాఠశాల పిఈటి బి మధు బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు .

స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగానికి అందిన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం అందించాలని కమిషనర్ సూర్యతేజ విభాగం సిబ్బందిని ఆదేశించారు. శనివారం నగర పాలక సంస్థ పరిధిలోని సమస్యల ఫిర్యాదుల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ విభాగాన్ని ఆయన పరిశీలించారు.

నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :కొడవలూరు మండలం, పల్లిపాళెం ప్రాంతానికి చెందిన తిరుమూరు శ్రావణి హత్యకు సంబంధించిన కేసులో నిందితులైన తల్లిదండ్రులు తిరుమూరు వెంకటరమణయ్య, దేవసేనమ్మ దంపతులను పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసు పేర్కొన్నారు. శనివారం నగరంలోని రూరల్ డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. తమ మాటలను వ్యతిరేకించి, ఇష్టానికి వ్యతిరేకంగా కుతురు కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతో కన్న కూతుర్నే తల్లిదండ్రులు కడతేర్చిన ఘటన కొడవలూరు మండలం, పల్లిపాళెం చోటు చేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంత పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.ఈ విచారణలో తిరుమూరు వెంకటరమణయ్య, దేవసేనమ్మ దంపతులు తమ కన్న కూతురు కులాంతర వ్యక్తిని ఇష్టపడి , అతనితో సహజీవనం చేస్తానని చెప్పడంతో తల్లిదండ్రులు ఈ దుచ్చర్యలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. మృతురాలికి గొంతుకు చీరను కట్టి బలవంతంగా పురుగుల మందును తాగించారన్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఇంటికి సమీపంలోని గడ్డివాము వెనుక ఖాళీ స్థలంలో పూడ్చిపెట్టినట్లు అంగీక రించారన్నారు.

'మానుగుంట' పయనం ఎటు..?

కందుకూరులో చర్చ

ప్రజాశక్తి-కందుకూరు

మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి దారి ఎటు? రాష్ట్రంలో వైసిపికి చెందిన పలువురు నాయకులు టిడిపి వైపో, జనసేన వైపో చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గంలో ఇప్పుడు మానుగుంటపై చర్చ సాగుతోంది. ఇది ఊపిరి పోసుకోవడానికి బలమైన కారణాలే ఉన్నాయి. గత శాసనసభ ఎన్నికల వరకు వైసిపి నేతగా వెలిగిన మహీధరడ్డి రెండు వారాల కిందట కందుకూరు లోని తన కార్యాలయంలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఫోటోలను తొలగించారు. వినాయక చవితి సందర్భంగా మహీధరడ్డి కార్యాలయం వద్ద వెలిసిన ఫ్లెక్సిలలోను జగన్మోహన్ రెడ్డి ఫోటో లేదు. గత శాసనసభ ఎన్నికల్లో వైసిపి మహీధర్ రెడ్డికి పార్టీ అభ్యర్థిత్వం ఇవ్వలేదు. అప్పటి కనిగిరి శాసనసభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కందుకూరు తీసుకొచ్చి పార్టీ అభ్యర్థత్వాన్ని కట్టబెట్టింది. బుర్రా మధుసూదన్ యాదవుని గెలిపించాలని అప్పట్లో మహీధర్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు .ప్రత్యేకంగా నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించి బుర్రాతోపాటు విజయ్ సాయి రెడ్డిని గెలిపించాలని మహీధర్ రెడ్డి చెప్పినప్పటికీ శాసనసభ ఎన్నికల్లో ఆయన పార్టీకి వెన్నుపోటు పొడిచారనే ఆరోపణలు గుప్పుమన్నాయి. అప్పట్లో టిడిపి అభ్యర్థిగా నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గానికి పోటీ చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో మహీధర్ రెడ్డి సన్నిహితంగా మెలిగారనే ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మహీధర్ రెడ్డి కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు మాయం కావడంతో ఇప్పుడు నియోజ కవర్గంలో చర్చోపచర్చలు మొలకెత్తాయి. ఈ అనుమానానికి తగ్గట్టుగానే ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షుడు,దర్శి ఎంఎల్ఎ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం కందుకూరు వచ్చి కార్యాలయంలో మహీధర్ రెడ్డిని కలిశారు. నెల్లూరు జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి కూడా మహీధర్ రెడ్డితో ఫోన్లో మంతనాలు జరిపినట్లు వినిపిస్తోంది. మహీధర్ రెడ్డి పార్టీ మారబోతున్నారనే అంచనాలతోనే శివప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి ఆయనతో మంతనాలు జరిపారనే ప్రచారం జరుగుతుంది. వాస్తవానికి మహీధర్ రెడ్డి తెలుగుదేశం వైపు చూస్తున్నారని ప్రచారం నియోజకవర్గంలో రెండు వారాలుగా సాగుతోంది. గత శాసనసభ ఎన్నికల సమయంలోనూ టిడిపి అధిష్టానం దూతలు మహీధర్ రెడ్డితో మంతనాలు జరిపారు. 2019 శాసనసభ ఎన్నికల సమయంలోనూ మహీధర్ రెడ్డి తెలుగుదేశం వైపు వెళ్తారా లేక వైపిపి వైపు వెళ్తారనే చర్చ సాగింది. చివరకు ఆయన వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి నాలుగోసారి కందుకూరు నియోజకవర్గం నుంచి విజయ ఢంకా మోగించారు. మరో మాటలో చెప్పాలంటే 2019 ఎన్నికలకు ముందు నుంచే తెలుగుదేశం పార్టీ అధిష్టానం నేతలతో మహేందర్ రెడ్డి కి సంబంధాలు ఉన్నాయి. అధిష్టానం నేతల కూడా మహీధర్ రెడ్డి తో మంతనాలు ఆనాడు సాగించారు. వైసిపి మహీధర్ రెడ్డి కి తగినంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు అనే విషయం స్పష్టంగానే ఉన్నప్పటికీ ఆయన ఇప్పుడు తెలుగుదేశం వైపు ఎందుకు చూస్తున్నారనే ప్రశ్నలు చెలరేగుతున్నాయి. వచ్చే శాసనసభ ఎన్నికల లోగా నియోజకవర్గ పునర్ విభజనలో భాగంగా కందుకూరు నియో జకవర్గం రెండు వేర్వేరు నియోజక వర్గాలుగా చీలిపోయే అవకాశముంది. అలాంటి సమయంలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి మహీధర్ రెడ్డికి టిడిపి అభ్యర్థిత్వం లభించక పోదా అనే ఒక అంచనా. మరి కొందరేమో మహీధర్ రెడ్డి ఈసారి తెలుగుదేశం వైపు కాక జాతీయ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని అంచనాలు వేస్తున్నారు. ఆయన గతంలో మూడుసార్లు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగానే ఈ నియోజకవర్గం నుంచి గెలిచాడు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని పని చేశారు. రాష్ట్రంలో జాతీయ కాంగ్రెస్ విజయ అవకాశాలు లేకపోయినప్పటికీ వచ్చే లోకసభ ఎన్నికల్లో ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నందున మహీధర్ రెడ్డి ఆ వైపు వెళ్తారనే అంచనాలు వేస్తున్నారు.ప్రతి రోజు మహీధర్ రెడ్డి కందుకూరులోని తన కార్యాలయానికి వచ్చి తన వద్దకి వచ్చేవారితో మాట్లాడుతున్నారు.

జగన్మోహన్‌రెడ్డి ఫోటో లేని ఫ్లెక్స్ ఇదీ..



మహీధర్ రెడ్డి,
మాజీ మంత్రి

రాష్ట్రంలో సుపరిపాలన : ఇంటూరి

ప్రజాశక్తి-గుడ్లూరు : రాష్ట్రంలో టిడిపి పాలన అధికారంలోకి రావడంతోనే ప్రజలకి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. చంద్రబాబు పాలన వచ్చి వంద రోజులు అయిన సందర్భంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు లోని మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో ఇంటూరు నాగేశ్వరరావు మాట్లాడారు.మండల టిడిపి అధ్యక్షులు జెని గర్ల నాగరాజు పువ్వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య చెన్నారెడ్డి మహేష్ ఎమ్మార్వో స్వర్ణ విద్యుత్ ఏఈ పి శ్రీనివాసులు అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఓ అరుణ సూపర్వైజర్ కామేశ్వరి పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంగన్‌వాడీల స్టాల్స్ : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమములో భాగంగా ఏర్పాటైన సభ వేదిక దగ్గర ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ ఆదేశాల మేరకు మండలం నలుమూలల నుంచి వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారంతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. స్టాల్స్‌ను ఎంఎల్ఎ ఇంటూరు నాగేశ్వరావు సర్పంచ్ పాలకుర్తి శంకర్ తదితరులు పరిశీలించారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

'గురజాడ'కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక కొండాయపాళెం ప్రాంతంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో గురజాడ అప్పారావు 163 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన గురజాడ సేవలను కొని యాడారు. ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వర రావు, రాశి పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :వైద్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నగరంలోని పలు స్కానింగ్ కేంద్రాలను వైద్య శాఖ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం నగరంలోని సరస్వతి స్కాన్ సెంటర్, సాయి పథకం వైద్యశాల, సింహపురి స్కానింగ్ సెంటర్, విజయ ఆసుపత్రి, క్రిస్టల్ స్కాన్ సెంటర్‌లను తనిఖీ చేసి రికార్డులను, నివేదికలను , ఫాం-ఎఫ్‌లను పరిశీలించారు.అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఖాదరువలి, జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జి.విజయ్‌కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి కె.కనకరత్నం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

నెల్లూరు :విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటే నే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె.రామారావు పేర్కొన్నారు. శనివారం దర్గామిట్ట ప్రాంతంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దర్గామిట్ట నెల్లూరులో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలు, ఆటల పోటీ లు నిర్వహించారు. విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. సమగ్ర శిక్ష ఏఎంఓ సుధీర్ బాబు మాట్లాడారు.ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తీరంలో చెత్త తొలగింపు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండలంలోని కోడూరు బీచ్‌లో శనివారం 'స్వచ్ఛ సాగర్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాగర మిత్ర మత్స్యకార ప్రతినిధులు, ఫిష రీస్ సంస్థ బాల రక్షాభారత్ చె న్నపల్లిపాలెం హై స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కలిసి తీరం వెంబడి చెత్తాచెదారం, ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి ట్రాక్టర్ ద్వారా బయటి ప్రాంతానికి తరలించారు.ఇందుకూరుపేట ఎఫ్ డిఓకే సంజయ్ స్టీఫెన్, సాగర్ మిత్ర ఇంచార్జ్ ని ర్వాహ కులు ముత్యాల సుధాకర్, జిల్లా అధ్యక్షులు కే రమేష్, మానవ చైతన్య సమితి ప్రతినిధి కొమారి నివాసులు, ముత్యాల అయ్యప్ప, పామంజి లక్ష్మయ్య, పరదేశి చల పతి, పామంజి శివబాల, రక్షాభారత్ ప్రతినిధి షేక్ మస్తా న్,మెరైన్ సిబ్బంది శేషగిరి, సంజీవి, చెన్నపల్లిపాలెం ప్ర ధానోపాధ్యాయులు ఆర్. సాయి ప్ర సాద్ ఉన్నారు.

విజయ్‌కుమార్‌రెడ్డిపై వైసిపి నాయకులు ధ్వజం

నెల్లూరు : కార్యకర్తలకు ద్రోహం చేసే నాయకుల వెంట నడవలేమని పలువురు వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు పేర్కొన్నారు. వైసిపి రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్ రెడ్డికి సొంత గ్రామం చింతారెడ్డిపాలెంలో ఆయన నాయకత్వం పట్ల విశ్వాసం లేని వైసిపి నేత ఎంబేటి చిన్నబాబు, వావిలేటిపాడు చంద్ర లు తమ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గ్రామంలో గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన గ్రామంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంబేటి చినబాబు మాట్లాడుతూ ఆనం విజయకుమార్ రెడ్డి తమను రకరకాలుగా ఇబ్బం దులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ద్రోహం చేసే ఆనం విజయ్ కుమార్ రెడ్డి లాంటి వ్యక్తులకు రూరల్ వైసిపి ఇన్‌ఛార్జి పదవిని ఇవ్వడాన్ని జీర్ణిం చుకోలేక ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

సమయపాలన పాటించని ప్రయివేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇంటర్మీడియట్ కాలేజీలు తమ ఇష్టానుసారంగా సమయపాన పాటించకుండా సాయంత్రం వేళ 7,8 గంటలు వరకు విద్యార్థులను ఒత్తిడి చేస్తూ తరగతులు నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఈ మేరకు ఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్.ఐ.ఒ కార్యాలయంలో ఏ.వోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తాము ఇష్టానుసారంగా సాయంత్రం వేళలో స్పెషల్ క్లాసులు పేరుతో రాత్రి వరకు కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయన్నారు. అటువంటి కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు విష్ణు, జీవన్, విక్రమ్ పాల్గొన్యారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజాసేవను అదష్టంగా భావించి ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవ చేయాలని జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుకు స్పందించిన ఆ పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లికార్జున యాదవ్ తాడేపల్లి లోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సమక్షంలో రూ. 10 లక్షలు విరాళం అందజేశారు. అనంతరం డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జిల్లాలో జనసేన పార్టీ సభ్యత నమోదు రికార్డు స్థాయిలో చేపట్టడం అభినందనీయమన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని నూనె మల్లికార్జున యాదవ్ పవన్ కళ్యాణ్ కు వివరించారు. ప్రజల సమస్యలు కూడా పరిష్కారం అయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నామని తెలిపారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు:మండల కేంద్రంబీసి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓపద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.రాగులు, సజ్జలు, జొన్నలు, చిరు ధాన్యాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికా హార లోపాలను నివారించవచ్చని, ఫలితంగా వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధ, అంగన్వాడీ వర్కర్లు చంద్రకళ, శాంతి కుమారి, హెల్పర్లు లక్ష్మీదేవి, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పురపాలక నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగా ప్రసాద్‌ను వైసిపి నాయకులు, కౌన్సిలర్లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్ష్యనాయుడు, ప్రతాప్ తదితరులున్నారు.

అగ్రనాయకుల చిత్ర పటాలు బహూకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు వెన్నవాడ పంచాయతీ వార్డు మెంబర్ పసుపులేటి శ్రీరామ్ ఆధ్వర్యంలో వెన్నవాడ సచివాలయ సిబ్బందికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చిత్రపటాలు బహూకరించారు. కార్యక్రమంలో వెన్నవాడ టిడిపి నాయకులు, ఏలూరు కిరణ్ కుమార్, దిసంచర్ల మాధవ్, నరసింహ, బిఎల్ఎ ఏలూరు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు: కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల పూర్తయిన సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు అల్లంపాడులో గూడాల శ్రీనివాసులు, ఖాదర్పూర్ లో అన్నవరపు నారాయణరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సన్ను వారి పల్లిలో గుమ్మా రవీంద్రారెడ్డి, పొంగూరు కండ్రిగలో చిన్న కృష్ణయ్య మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, పడమటి నాయుడు పల్లిలో కర్యావుల శ్రీనివాసులు, తిక్కవరంలో మాడుపూరు చంద్రబాబు, హర్ష ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఖాజా మస్తాన్, ఏఎన్ఎం తనూజ, మోహన్ కృష్ణ, టిడిపి నాయకులు పకూర్ షా, రంతుల్లా, ఖాజా హుస్సేన్, ఖాదర్‌బాషా, ఖాదర్ హుస్సేన్, మస్తాన్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అవగాహన కల్పించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, ఇతర గృహ నిర్మాణ పథకాల ద్వారా లబ్ధిదారులకు త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, ఆ ఆదేశాలకు అనుగుణంగా సచివాలయాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 28వ తేదీ హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందచేస్తున్న రూ.1.80 లక్షల ప్రోత్సాహక నగదును స్టేజిల వారిగా చెల్లించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా బేస్ మెంట్ పూర్తి చేసుకున్న వారికి 50 రోజులు పని దినాలు, రూఫ్ లెవల్ వరకు చేసుకున్న వారికి 40 రోజుల పని దినాలు వేతనం రూపంలో ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలిపారు. అదే విధంగా పొదుపు గ్రూపులలో ఉండి అర్హత ఉన్న వారికి ఎస్ హెచ్ జీ రుణాలు ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సంఘబంధం వీఓఏల సమక్షంలో ఈ విషయంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు నిరంతర పర్యవేక్షణ ద్వారా సకాలంలో బిల్లులు పెడుతూ లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శరత్ చంద్ర, తదితరులున్నారు.

'విట్స్‌లో పైథాన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-కావలి:విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎఐఅండ్ఎం.ఎల్ విభాగంలో ఈ గత రెండు రోజులుగా "పైథాన్ ప్రోగ్రామింగ్ అండ్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్" శీర్షిక పై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి టి.సి.ఎస్ ఇంజినీరు మహేంద్రరెడ్డి ప్రసంగిస్తూ, మెషిన్ లెర్నింగ్ లో వాస్తవిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఎ.ఐఎం.ఎల్ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్ కుమార్ సదస్సును ఉద్దేశించి, భవిష్యత్తులో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ముఖ్య పాత్ర పోషిస్తుందని, వైద్య, సామాజిక అవసరాలు, సమస్యలను పరిష్కరించడంలో విద్యార్థులు మెషీన్ లెర్నింగ్ వినియో గించే దిశగా తీర్చి దిద్దేందుకు భవిష్య ప్రణాళికతో తాము సిద్ధంగా ఉన్నామని తెలియ జేశారు. విద్యార్థులు ఇటువంటి సాంకేతిక సదస్సులను వినియోగిం చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమం నిర్వహించిన విభాగాధిపతిని ప్రిన్సిపల్ డాక్టర్.శేషయ్య అభినందించారు. అధ్యాపకులు, విద్యార్థులు చురుగ్గా పాల్గొని తమ ఆలోచనలను చర్చించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం లో భాగంగా 23వ వార్డు పరిధిలోని తెదేపా నాయకులు చెరుకూరు తిరుపతి నాయుడు ఇంటి వద్ద అనేక ప్లాస్టిక్ వేస్ట్ మెటీరియల్ తో మొక్కలు నాటి సుందరవదనంగా తయారుచేసిన పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి నాయుడు ప్లాస్టిక్ వేస్ట్ మెటీరియల్ ను మొక్కల నాటి ప్లాంటేషన్ చేయడం అద్భుతంగా ఉందని ఆయనను ఆదర్శంగా తీసుకొని మొక్కల నాటాలన్నారు. అనంతరం కమిషనర్‌ను శాలువాతో తిరుపత నాయుడు సన్మానించారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజ రెడ్డి , కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, , ఏ ఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పోలీసులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం:ప్రజలను రక్షించేందుకే పోలీసులు ఉన్నారని ఎటువంటి అసంఘటనలు జరిగిన వెంటనే సహకరించి సమాచారం అందించాలని సిఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. స్థానిక మండలంలోని మినగల్లు గ్రామంలో ఎస్‌పి ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమాన్ని ఎస్ఐ సంతోష్ రెడ్డి తో కలిసి శనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న పోలీసుల దృష్టికి తీసుకువస్తే సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని వెల్లడించారు. ఫోన్ల ద్వారా వచ్చే మోసపూరిత సందేశాలకు లోనవకుండా మేధస్సును ఉపయోగించి మోసగాళ్ల నుంచి తెలివిగా బయటపడాలని సూచించారు. విద్యార్థులపై ర్యాగింగ్ చేసే ఆకతాయిల గురించి, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే మందు బాబుల గురించి, ఇసుక మాఫియా గురించి కొందరు గ్రామస్తులు సిఐ దృష్టికి తీసుకుపోగా అటువంటి వారిపై తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత, కోటంరెడ్డి సురేష్ రెడ్డి, చిలకపాటి అంకయ్య, మల్లికార్జున్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, బొర్రు రాము, ఏ ఎస్ఐ వెంకయ్య, కానిస్టేబుల్ అనిల్, గ్రామస్తులు. పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ

ఆశా వర్కర్ పై సర్పంచ్ వేధింపులు

విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-కలిగిరి

దళిత మహిళ అయినా ఆశ వర్కర్ పందిటి విజయమ్మను రాజకీయ వేధింపుల్లో భాగంగా విధుల నుంచి తొలగించిన ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, స్థానిక పిహెచ్‌సి వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, జిల్లా నాయకురాలు పి.అరుణ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఎటువంటి అభియోగాలు లేకుండా విధులు నిర్వహిస్తున్న , దళిత మహిళల ఆశా వర్కర్ పందిటి విజయమ్మను రాజకీయ వేధింపులతో తొలగించడం దుర్మార్గమన్నారు. గత మూడు నెలల నుంచి అధికారులు, ఎం ఎల్ఎ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కా రం చేయకపోవడం అన్యాయమన్నారు. కరోనా టైం లోను మేము ప్రాణాలకు తెగించి, ప్రజలకు సేవ చేశా మన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్స్ కి జీతాలు పెంచు తారని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తే, స్థాని కంగా ఉండే కొంత మంది నాయకులు, చిరు ఉద్యోగులై నటు వంటి ఆశ వర్కర్స్ ని, స్కీం వర్కర్స్ ని ఇబ్బం దులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓపక్క చిరు ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిం చమని చెప్పి ఈ రకంగా రాజకీయ వేధింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉద్ధృతంగా చేస్తామని హెచ్చరించారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్స్, సిఐటియు నాయకులపై పోలీసులు వచ్చి మాకు సర్పంచి రిపోర్ట్ చేశారు మీరు ధర్నా చేయకూడదన్నారు. పర్మిషన్ కావాలి అని అనగా సిఐటియు నాయకులు జోక్యం చేసుకొని మేము ప్రశాంతంగా స్థానిక పిహెచ్సి ముందు ఆందోళన చేసుకుంటున్నామన్నారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేయలేదన్నారు. కాబట్టి తాము ధర్నా కొనసాగిస్తామని చెప్పారు. మీరు ధర్నా శిబిరం తొలగించాలని పోలీసులు దురుసుగా వ్యవహరించి సిఐటియు జిల్లా నాయకులు కే.పెంచల నరసయ్యను అరెస్టు చేసి జీపుఎక్కించగా, ఆశా వర్కర్స్ ఆందోళన చేయగా వదిలిపెట్టారన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ ఒక దళిత మహిళ అయినటువంటి ఆశ వర్కర్ కి న్యాయం చేయాలని, ప్రశాంతంగా పిహెచ్సి ముందు ఆందోళన చేస్తుంటే పోలీసులు ఈ రకంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. మీరు అరెస్టులు చేసిన, కేసులు పెట్టిన దళిత మహిళకు న్యాయం జరిగేంత వరకు, తిరిగి ఆమెని విధుల్లోకి తీసుకునే అంతవరకు మా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రేపటి నుంచి యథావిధిగా మా ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మేరీ, గౌసియా, మంజుల, అంజమ్మ, సులోచన, ధనమ్మ, ప్రసన్న, బాధితురాలు పి.విజయమ్మ పాల్గొన్నారు.

పోలీసులతో వాగ్వాదం చేస్తున్న నాయకులు

ఆక్రమణలో గండ్లవీడు చెరువు..

..రైతుల ఆందోళన
..పట్టించుకోని అధికారులు
-..చెరువు కింద 8 గ్రామాల ఆయకట్టు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలంలోని గండ్లవీడు చెరువుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ చెరువు కింద దాదాపు 8 గ్రామాల ఆయకట్టు ఉంది. 1800 ఎకరాలకు సాగునీటి అవసరాలను రైతుల అవసరాలను తీరుస్తుంది. కావేరి వాగు ప్రధాన వనరుగా నిర్మించిన చెరువు నీటి నిల్వ ప్రాంతంలో గుండె మడగల , చౌటపల్లి, గండ్లవీడు చెరువులకు రెవెన్యూకి చెందిన పొలాలు ఉన్నాయి. వింజమూరు మండలానికి చెందిన ఓ రైతు గతంలో కుంట చేను అంటూ చెరువు సమీపంలోని పొలం 9.5 ఎకరాలు కొన్నాడు. జామాయిల్ వేసి సాగు చేసుకుంటూ ఉన్నాడు. అదే క్రమంలో దానికి పక్కనే ఉన్నటువంటి మరో రెండు ఎకరాలు ఆక్రమించుకున్నారు. ఉండే ప్రాంతంలోనే 8 ఎకరాలు చదును చేశారు. చెరువులో నీటి నిల్వ ఈ పొలం లేక రాకుండా అడ్డుకట్ట వేశారు. ఈ పొలం చెరువు విస్తీర్ణం కావడంతో నాలుగేళ్ల క్రితం ఐటీసీ వారు పశువుల దాహార్తి రైతుల అవసరాల కోసం నీటి నిల్వ విస్తీర్ణం తగ్గింది. ఈ పనులు, ఎవరూ అభ్యంతరాలు చెప్పలేదు ఉన్నట్టుండి ఇలా ఆక్రమించడంతో రైతులు విస్తు పోయారు. దాంతో చెరువు పంట సజావుగా ఉండాలంటే నీరు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆక్రమిస్తున్న పట్టించుకోని వారు లేరు. ఈ పరిస్థితి చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

రైతు మామిళ్ల పెంచలయ్య..

నరసింహులు

పెంచలయ్య

గండ్ల వీడు చెరువులో కట్టల వేసి ఆక్రమించిన పొలం చెరువు విస్తీర్ణమే. చెరువు లోకి నీళ్లు వస్తే ఈ ప్రాంతంలో నీళ్లు నిలువ ఉంటుంది. అలాంటి చెరువు విస్తీర్ణంలో అడ్డుకట్ట వేసి ఆక్రమించడం అత్యంత దారుణమని తగిన చర్యలతో ఆక్రమణ అరికట్టాలి.

మాముదూరు నరసింహులు సర్పంచ్ గండ్ల వీడు

చెరువులో అడ్డుకట్ట వేసి ఆక్రమించారు. వర్షాలు లేక పంటలు లేకపోవడంతో రైతులు అటువైపు వెళ్లడం లేదు. అదే అదునుగా చెరువును ఆక్రమిస్తున్నారు. ఈ ఆక్రమణలపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

ప్రజాశక్తి-కావలి.:వెంగళరావు నగర్‌లోని పురపాలక ఉన్నత పాఠశాలలోని 10(ఏ) నావెల్ యూనిట్ ఎన్.సి.సి కాడేట్స్ పాఠశాల ప్రాంగణంలో ఇరవై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడు తూ 10(ఏ) నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదం గవే ఆదేశాలు మేరకు మొక్కల్ని నాటామని చెప్పారు. మానవాళి భూమిపై జీవనం కొనసాగించాలంటే చెట్లుఎంతో ముఖ్యమన్నారు. అందరం కలసి మొక్కల్ని పెంచాలన్నారు. మొక్కలు నాటడం తోటి మన పని పూర్తి కాదని వాటిని సంరక్షించి పెరిగి పెద్దది అయ్యే బాధ్యత ను కూడా తీసుకోవాలని చెప్పారు.ప్రధానోపాధ్యాయులు హయ్యాల్ హయ్యూమ్ మాట్లాడుతూ ఓజోన్ పొర ఉండాలి అంటేచెట్లు ప్రధానమని చెప్పారు. కార్యక్రమంలో జీవశాస్త్ర అధ్యాపకులు అంజాద్ అలీ, ఎన్.సి.సి. కాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఇది మంచి ప్రభుత్వం..

ప్రజాశక్తి-అనంతసాగరం:దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో శనివారం మండల కేంద్రం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని కేతా శ్రీనివాసులు రెడ్డి,ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేతా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల్లో ప్రజలు మెచ్చిన కొన్ని ముఖ్య కార్యక్రమాలు గురించి అందరికి తెలియజేశారు. అందులో కొన్ని ముఖ్యమైన పథకాలను ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అమలుపరిచారు.కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చల్లా శివారెడ్డి, బట్రెడ్డి జగన్మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఖలీల్, మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

బిజ్జంపల్లిలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం కరపత్రాలను టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న టిడిపి నాయకులతో పంపిణీ చేశారు. శనివారం మండల పరిధిలోని బండగనిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి బీసీ కాలనీలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటి ఇంటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొదుపు ఎపిఎం ఖాజారంతుల్లా, సీనియర్ నాయకులు బొజ్జ నరసింహులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఈర్ల శంకర్, షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

సంస్కరణల పేరుతో రవాణా రంగం నిర్వీర్యం

ప్రజాశక్తి-నెల్లూరు:

కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో రవాణా రంగానికి చెందిన కొన్ని అంశాలను (డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేసే అధికారాలను) ప్రయివేట్ సంస్థలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని రవాణా రంగం కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 24వ తేదీన నగరంలోని ఆర్‌టిఎ కార్యాలయ ముట్టడి చేసేందుకు పిలుపునిచ్చాయి. అంతే కాకుండా ఈ నిర్ణయాన్ని అమలు చేసే ముందు ప్రభుత్వం పునరాలోచన చేయాలంటూ రవాణా రంగానికి చెందిన పలువురు కార్మికులు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం టూవీలర్స్ నుంచి భారీ వాహనాలను నడిపేందుకు రవాణా శాఖ నుంచి తీసుకుంటున్న డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయడం, వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందజేసే అధికారం ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తు నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఈ క్రమంలో మూడు జిల్లాల్లో అమలు చేసేందుకు సన్నాహాలు చేపట్టింది. వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మంజూరు చేయాలంటూ కంపెనీ నుంచి వచ్చిన పెయింటింగ్ ఉండాలని, వాహనం కంపెనీ నుంచి డెలివరీ తీసుకొనే సమయంలో ఎటువంటి ఫిట్టింగ్స్ కలిగి ఉంటుందో అదే విధంగా ఉండాలని, ఎటువంటి మార్పులు చేర్పులు చేయరాదని, ఆ విధంగా చేస్తే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మంజూరు చేయకూడదని షరతులు పెట్టింది. ఈ షరతులను ప్రయివేట్ వ్యక్తులు తమకు అనుకూలంగా మార్పుచేసుకోని ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మంజూరు చేసే సమయంలో వాహన యజమాని నుంచి అధిక మొత్తంలో నగదు వసూళ్లకు పాల్పడతారని కార్మికులు వాపోతున్నారు. ఆర్‌టిసి కార్మికులకు సంబంధించిన ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకోని నగరంలో ఆ యూనియన్ శ్రేణులు ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది రక్తదాన శిభిరం నిర్వహించింది.మరి కొంత మంది వైసిపికి చెందిన నాయకులు విజయవాడకు పయనం అయి పార్టీ అధినాయకత్వం సమక్షంలో టిడిపిలో చేరారు. జిల్లాలో వైసిపి ఖాళీ అవుతున్న తరుణంలో ఆ పార్టీ అధినాయకత్వం జిల్లా అధ్యక్షుడిగా , నగర, రూరల్, ఇన్‌ఛార్జిలుగా, కార్పోరేషన్ పరిశీలకులుగా, పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులుగా నాయకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకోని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు జిల్లాలో టిడిపి నాయకులు ఇది మంచి ప్రభుత్వం అన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

వీక్షణం

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం, అక్కరాజువారి కండ్రిగ గ్రామంలోని ఎంకెఎస్. ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠ శాల నందు స్వచ్ఛ హి సేవా కార్యక్రమం ఎంపీడీఓ సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పాఠశా లలోని విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

ఆర్ఎస్ఆర్‌లో అథ్లెటిక్ మీట్.

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం నుంచి అథ్లెటిక్ మీట్ జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ విద్యార్థిని విద్యా ర్థులకు అధ్యాపకర సిబ్బందికి సపరేటుగా స్పోర్ట్స్ ను కండక్ట్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ ఆర్ వి రమణారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఏ కిరణ్ కుమార్, సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాలెం పట్టణం డి ఎల్ ఎన్ ఆర్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువ కేంద్ర, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సేవలో భాగంగా విద్యార్థులతో కలసి శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేందర్ రెడ్డి మాట్లా డుతూ స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్నట్లు తెలిపారు.

ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి:స్థానిక మందాడి(కీర్తిశేషులు వ్యాయామ ఉపాధ్యాయులు) భాస్కరరాజు(జె. బి.)క్రీడా మైదానం లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల (స్పోర్ట్స్)లో క్రీడాకారులు హోరా హోరీగా తలపడ్డారు.బాలికల అథ్లెటిక్స్ విభాగంలో సామి శేషాచలం శెట్టి విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల 10వతరగతి విద్యార్థిని టి. పూర్ణిమ 15 పాయింట్లు సాధించారు. కావలి ప్రాంత పాఠశాలల ఓవరాల్ ఛాంపియన్ షిప్పుసాధిం చింది. బాలుర విభాగం లో కావలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల10వ తరగతి విద్యార్థిపి.కృష్ణ చైతన్య స్పోర్ట్స్ లో 12పాయింట్లు తెచ్చుకుని ఛాంపియన్ షిప్ సాధించుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన గేమ్స్ పోటీలలో విద్యార్థులు హోరాహోరీగా తలపడ్డారు .వాలీ బాల్ పోటీల బాలికల విభాగంలోజి. ప. హై. స్కూల్, విశ్వోదయ బాలికల హై స్కూల్ జట్లు విన్నర్స్,/ రన్నర్స్ గా నిలిచారు.ఖోఖోలో విశ్వోదయ బాలికల హై స్కూల్, కొత్తపల్లి జి. ప. హై స్కూల్ జట్లు విన్నర్స్/ రన్నర్స్‌గా గెలుపొందారు.

పొలం వద్ద నిరసన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరులో పంచాయతీ మేత పోరంబోకు పొలం వద్ద గ్రామానికి చెందిన ముడియాల మురళీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పంచాయతీ మేత పోరంబోకు భూమి అయితే అటవీ శాఖ అధికారులు తమదంటూ అక్రమంగా అటవీ మొక్కలను నాటారు. తాము పదేళ్లుగా తమదే అంటూ కోర్టుకు వెళ్లడం జరిగింది. తాజాగా గత జులై 31న నాలుగు వారాలు పాటు స్టేటస్‌కో హైకోర్టు విధించినప్పటికీ అక్రమంగా అటవీ శాఖ అధికారులు కోర్టును ధిక్కరించి మొక్కలు నాటారు. వారి తీరుకు నిరసనగా ఈరోజు ధర్నా చేపట్టడం జరిగిందన్నారు.సర్వే నెంబర్ 518 లో సుమారు 1113 ఎకరాలు ఉండగా ప్రస్తుతం 840 ఎకరాలు చూపిస్తున్నారు. మిగిలిన పొలం ఏమైనాట్లు? 99 సర్వే నెంబర్లు దాదాపు 400 ఎకరాలు ఉండగా సుమారు 100 ఎకరాల్లోను 518లో 30 ఎకరాల్లోను అక్రమంగా మొక్కలు సాగు చేశారు. మొక్కలు సాగు చేయడం వలన జీవాలపై ఆధారపడి బతుకుతున్నటువంటి స్థానికులకు జీవన ఆధారం లేకుండా పోతుంది. రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు ఉమ్మడిగా సర్వే నిర్వహించి వారి భూములకు వారు హద్దులు ఏర్పాటు చేసుకున్న తర్వాత మొక్కలు నాటాలని సూచించినప్పటికీ అలాకాకుండా మొక్కలు నాటేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే తాము సుప్రీంకోర్టు సైతం ఆశ్రయిస్తామన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద అయినా ఆందోళనకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిపో మేనేజర్

కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-కావలి

ఎపిఎస్ ఆర్టీసీ కావలి డిపో కార్మికులు గత పది రోజులుగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నా రు. ప్రతిరోజూ ఉదయం 6నుంచి 8 గంటల వరకు బస్టాండ్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు ఆపనీయకుండా అడ్డుకుంటున్నారు. హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు కావలి బస్టాండ్ వద్ద ఆపి నెల్లూరు ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ఆర్టీసీ ఆదాయానికి తీవ్రంగా గండి పడుతున్న దృష్ట్యా రీజియన్ మేనేజర్ సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం రామకృష్ణ, బస్టాండ్ మేనేజర్ ఎం రమేష్ బాబు, రవిప్రకాష్ , రఘు నాథరెడ్డి, వెంకటేశ్వర్లు, చెంచు రామయ్య, కేవీ రమణయ్య, నారపరెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారం అవసరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పౌష్టికాహారం బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు అత్యంత అవసరమని సిడిపిఒ సునీలత అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోనే పేరారెడ్డిపల్లి మెయిన్ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ సునీలత మాట్లా డుతూ పౌష్టికాహారం, గర్భిణులకు, బాలింతలకు అత్యంత అవసరమని అందుకు ప్రభుత్వం పౌష్టికాహారంతో పాటు, పాలు, గుడ్లు బాలామృతం తదితరాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కేశవ నారాయణమ్మ, స్కూల్ టీచర్ సుధారాణి, ఏఎన్ఎం రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, మాదాల శ్రీదేవి, మాదాల వేణు కుమారి, జి.వాణి, సిహెచ్ రత్నమ్మ, పరమేశ్వరి , పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి:ఆంధ్రప్రదేశ్ వాలంటరీ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు దుప్పట్లు టవల్స్ పంపిణీ చేసినట్లు ఫడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పి.వి రమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ శనివారం విజయవాడ లోని పాత రాజరాజేశ్వరి పేట లో వరద బాధితులకు 250 కుటుంబాలకు దుప్పట్లో టవల్స్ ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటరీ హెల్త్ అసోసియేషన్ తాడేపల్లి వారి సహకారంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రెసిడెంట్ మోహన్ రావు, సెక్రటరీ షేక్ ఇస్మాయిల్, వైస్ ప్రెసిడెంట్ రుద్ర, ఆంధ్రప్రదేశ్ వాలంటరీ హెల్త్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వస్త్రాలను అందజేశారు.కార్యక్రమంలో నెంబర్లు శారద, విజయలక్ష్మి, కోఆర్డినేటర్ మన్మోహన్, ఈశ్వర్ రావు, స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పి.వి రమణయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-దగదర్తి:ప్రజా సంక్షేమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలోని మండలం పరిధిలోని చెన్నూరు పంచాయతీలో శనివారం రెండవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు ఘన స్వాగ తం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీదేవి, టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో క్లీనర్ దుర్మరణం

ప్రజాశక్తి-కోవూరు :ఆగి ఉన్న లారీని కార్గో కంటైనర్ ఢీకొనడంతో క్లీనర్ దుర్మరణం చెందాడు. ఈసంఘటన కొడవలూరు మండలం, రాచర్లపాడు ఇఫ్కో ఫ్యాక్టరీ ఎదురుగా శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..కావలి నుంచి చెన్నయ్ వైపు వెళుతున్న కార్గో కంటైనర్ డ్రైవర్ లక్ష్మణరావు నిద్రమత్తులో ముందు ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. దీంతో కంటైనర్‌లోని క్లీనర్ కోడేటి రవి, అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. లారీ డ్రైవర్ లక్ష్మణ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం.108 లో నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

'మున్సిపల్ స్కూల్లో ఎంఇఒ విజిట్

ప్రజాశక్తి-కావలి: మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఇంద్రానగర్‌లో ఎంఇఒ బండి గోవిందయ్య శనివారం విజిట్ చేయడం జరిగింది. ఆ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తోటి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను బోధించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు విషయంలో పర్ఫెక్ట్ గా బోధన చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో టాయిలెట్స్ పరిశుభ్రం గా ఉంచుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం క్వాలిటీగా పెట్టిం చాలని పొరపాట్లు జరగకుండా చూసుకో వాలని ఉపాధ్యాయుని కోరడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు ఇన్ టైంలో స్కూల్‌కి హాజరవ్వాలని అవుట్ టైం తరువాతే బడి వదలాలని సూచించారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గానికి సంబందించి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారుల చెక్కులను శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి పట్టణం ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. నలుగురు లబ్ధిదారులకు సంబంధించిన రూ.1,30,285 ల చెక్కులను వారికి అందజేశారు. త్వరితగతిన సహాయం అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి వారు ధన్యవాదాలు తెలిపారు.

CHANGE OF NAME
I, SYED UMME SABIHA (Old Name) wife of SYED ABDUL NAYEEM resident of D.No. 7-15-1A, Rama Mandiram Street, Cheekatithopu KAVALI Town, SPSR Nellore Dist.A.P. hereby declare that I have changed my name as
SYED SABIHA
(New Name)
hereafter call all purpose in future.